క్లుప్తంగా

24న దేవదాయ భూములు వేలం

పుంగనూరు: పట్టణంలోని ప్యాలెస్ ఆవరణలోని శ్రీమాణిక్య వరదరాజస్వామి ఆలయ భూములను లీజుకు ఇచ్చేందుకు ఈనెల 24న వేలం నిర్వహించనున్నట్టు దేవదాయశాఖ సహాయ కమిషనర్ ఏకాంబరం తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆలయాలకు సంబంధించి మేలుపట్ల, చెంగాలాపురం, పుంగనూరు, మేలుందొడ్డి, మార్లపల్లెలోని భూములను ఉదయం 10:30 గంటలకు వేలం వేయనున్నామని, ఆసక్తి గల రైతులు రూ.500 ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

కుప్పం: పట్టణం, గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలు, జాతరలు, ఊరేగింపులు, సమావేశాలు, ప్రచారానికి ఎన్నికల కమిషన్ నుంచి అనుమతులు తప్పనిసరిగా పొందాలని రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో విధిగా నిబంధనలు పాటించాలని చెప్పారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే సంబంధీకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

లయన్స్‌క్లబ్ అన్నదానం

వి.కోట: పట్టణంలో లయన్స్‌క్లబ్ సభ్యులు సోమవారం పేదలకు అన్నదానం చేశారు. ఈ సంస్థ సభ్యుల జన్మదినం పురస్కరించుకుని ప్రతి నెల 15వ తేదీన స్థానిక కేజీఎఫ్ బస్టాండు వద్ద అన్నదానం చేయడం ఆనవాయితీ అని క్లబ్ అధ్యక్షుడు లోకేష్, చైర్మన్ నాగ రాజేంద్ర, తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తమీమ్‌ఖాన్, సురేంద్రగౌడ్, ధీరజ్, మంజునాథ్, నాగభూషణం పాల్గొన్నారు.

ఉగాది క్యాలెండర్ల ఆవిష్కరణ



పలమనేరు: పట్టణంలోని వెలుగు కార్యాలయంలో స్థానిక త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి నిర్వాహకులు శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం 20 గ్రామాలకు చెందిన వెలుగు సమాఖ్య లీడర్లకు వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు భాస్కర్, వింధ్య, జీవరత్న, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో విగ్రహ ప్రతిష్ఠాపన

సదుం: మండలంలో కలకటవారిపల్లెలో నూతన కోదండరామస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు సోమవారం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంభాభిషేకం, కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

దాడులకు పాల్పడటం హేయం

కుప్పం: ఎన్నికల ప్రచారంలో ఉన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసులుపై దాడికి పాల్పడటం హేయమని కుప్పం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సతీష్ ఖండించారు. దాడికి పాల్పడిన నిందితులను గుర్తించి శిక్షించాలని ఆయన కోరారు.


క్రీడలూ అవసరమే



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్

గుడుపల్లె: వైద్య విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని పీఈఎస్ కళాశాల ప్రిన్సిపల్ హెచ్ఆర్ క్రిష్ణారావు అన్నారు. సోమవారం పీఈఎస్ కళాశాల ఆవరణలో వార్షిక టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ డాక్టర్స్ ప్రీమియం లీగ్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. వైద్య విద్యార్థులకు ఈ క్రీడలను 25వ తేదీ వరకు నిర్వహిస్తామని, మొత్తం పది జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్టు ఆయన చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ ర్యాలీ సుబ్బారావు శశిభూషణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్రలకు ఆద్యుడు చంద్రబాబు



ఎన్నికల ప్రచారం చేస్తున్న బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి

పుంగనూరు: రాష్ట్రంలో కుట్రలు, వెన్నుపోట్లు, కత్తిపోట్లు..లాంటి వాటికి ఆద్యుడు చంద్రబాబేనని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి దుయ్యబట్టారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని తూర్పు మొగశాల, ఎంబీటీ రోడ్డు, చింతలవీధి, కుమ్మరవీధి ప్రాంతాలలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిధున్‌రెడ్డిలకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అక్కడ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన హత్యాప్రయత్నం వెనుక కుట్రదారు చంద్రబాబు అండ్‌కో అని ఆరోపించారు. ఈ దాడిపై సీబీఐతో గానీ లేదా కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించి వాస్తవాల నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సిద్ధం సభలు, ఎన్నికల ప్రచారాలతో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం తథ్యమనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు సీఎం జగన్‌పై దాడులకు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితులలో సీఎంపై దాడి జరిగిందని , దీనికి బాధ్యత చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలన్నారు. కౌన్సిలర్లు సుప్రియ, కాళిదాసు ,రేష్మా, రెడ్డెమ్మ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అమరేంద్ర, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టండి

- వివక్ష లేకుండా అర్హులందరికీ పథకాల ఫలాలు
- పచ్చమీడియాతో నిత్యం విషం చిమ్ముతున్న చంద్రబాబు
- నన్ను గెలిపిస్తే కుప్పం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి భరత్



రాళ్లబూదుగూరు పైబాటలో కరపత్ర ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ భరత్



రామకుప్పం: ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు

శాంతిపురం: కుల, మత, రాజకీయ వివక్ష లేకుండా ప్రజలందరూ ప్రభుత్వ పథకాలతో బాగు పడాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టి, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని ఆ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్‌జే భరత్ కోరారు. సోమవారం ఆయన మండలంలోని రామేగానిపల్లె, రాళ్లబూదుగూరు పైబాట ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి ఓటర్లతో మాట్లాడారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం ద్వారా వారు పొందిన పథకాల లబ్ధిని వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతి కుటుంబానికి వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా నగదు జమ చేసిందన్నారు. పేదల సంక్షేమం కోసం పథకాలను అమలు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని దుష్ప్రచారం చేసిన వారు ఇప్పుడు ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మరోసారి వంచించేందుకు వస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు హామీల వరద పారించి, తర్వాత మ్యానిఫెస్టోను మాయం చేసే పెత్తందార్లతో అప్రమత్తంగా ఓటర్లు ఉండాలని కోరారు. 2014లో 620 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని, అదే 2019లో జగనన్న ఇచ్చిన హామీల్లో 99 శాతానికి పైగా నెరవేర్చి ప్రజల మన్ననలు పొందారన్నారు. అయినా పచ్చ మీడియాను అడ్డు పెట్టుకుని నిత్యం విషం చిమ్మడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని, కుట్రలతో సీఎంపై రాళ్లతో దాడి చేయించారని అన్నారు. సిద్ధం సభల్లో, బస్సు యాత్రలో జగనన్నకు లభించిన జనాదరణను ఓర్వలేక అయనపై దాడులకు ఉసిగొల్పారని చెప్పారు. ఇలాంటి ప్రయత్నాలతో జగనన్నను జనం నుంచి వేరు చేయలేరని స్పష్టం చేశారు.

నిత్యం అందుబాటులో ఉంటా

కుప్పం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటున్న తనను ఎమ్మెల్యేగా, రెడ్డెప్పను ఎంపీగా గెలిపించాలని భరత్ కోరారు. కరోనా కష్టకాలంతో సహా గత ఐదేళ్లుగా తాము జనంలోనే ఉన్నామని చెప్పారు. కరోనా కష్ట కాలంలో కూడా ఇక్కడే ఉంటూ ప్రజలకు నిత్యావసరాలు, కోవిడ్ బారిన పడ్డవారికి వైద్యం అందేలా చూశామన్నారు. జనం విపత్తును ఎదుర్కొంటుంటే హైదరాబాద్‌లో సురక్షితంగా దాక్కున్న వారు మళ్లీ ఇక్కడి ప్రజల ఓట్ల కోసం వస్తారని అపహాస్యం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు నిస్సార్, స్థానిక ఎంపీటీసీ రమేష్, సర్పంచ్ లక్ష్మీదేవి, నాయకులు వెంకట్రామరెడ్డి, రఘుపతి, అశోక్‌రెడ్డి, సూరిబాబు, నయాజ్, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

భరత్ గెలుపు కోసం ప్రచారం

రామకుప్పం: రామకుప్పంలో సోమవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను ఇచ్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు. కుప్పం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్‌ను ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గెలిపించాలని కోరారు. కుప్పం అభివృద్ధికి భరత్ శ్రమించారని, అలాగే టౌన్‌లో సుమారు కోటి రూపాయలతో నూతనంగా సిమెంటు రోడ్లు వేయించారన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉన్న భరత్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్ మురళీకృష్ణ, పార్టీ మండల కో–కన్వీనర్ చంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షుడు అప్పి, నేతలు సిద్ధప్ప, న్యాయవాది తస్లీద్, యశ్వంత్ రెడ్డి, ఏజస్, నయాజ్, ప్రసాద్, నారాయణస్వామి, జబీవుల్లా, తబ్రేజ్, డాక్టర్ విజయ్, శంకర్ పాల్గొన్నారు.

భర్త గెలుపు కోసం..



చెల్లిగానిపల్లెలో ప్రచారం చేస్తున్న దుర్గ

రామకుప్పం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని చెల్లిగానిపల్లెలో ఆదివారం రాత్రి ఆయన సతీమణి దుర్గ స్థానిక నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి ఓటర్లతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కుప్పంలో స్థానికంగా ఉంటూ భరత్ చేసిన అభివృద్ధి పనులను ఆమె వివరించారు. అలాగే గత ప్రభుత్వ పాలనలో పథకాల కోసం ప్రజలు పడిన కష్టాలు, ఇప్పుడు జగనన్న పాలనలో ప్రజల దరికే చేరిన పథకాలను బేరీజే వేసుకుని వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు రాజ్‌గోపాల్, రాజా, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భజన మందిరం ప్రారంభం

- పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే



భజన మందిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: మండలంలోని కొత్తపల్లెలో శ్రీసీతా రామాంజనేయ స్వామి భజన మందిరాన్ని నిర్మించారు. సోమవారం ఆలయాన్ని ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రారంభించారు. సీతారాముల చిత్రపటం ఏర్పాటు, కుంభాభిషేకం, పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తులు ఆయన్ను సత్కరించారు. పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డి, చిట్టి, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసి..ఆత్మీయ నివాళి



ముస్లింలతో కలసి పాడె మోస్తున్న ఎమ్మెల్యే

పలమనేరు: పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ మైనారిటీ నాయకుడు మహబూబ్ బాషా సోమవారం మృతి చెందాడు. ఇది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ పట్టణంలోని నాయకులతో కలసి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన ముస్లింలతో కలిసి పాడె (సలాత్–ఆల్–జనాజా) మోశారు. పట్టణ కన్వీనర్ జాఫర్, మసీదు పెద్దలు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

మా ఆయన అభివృద్ధి చేసి ఉంటేనే ఓట్లు వేయండి



పార్టీ ప్రచార కార్యక్రమంలో పావనీగౌడ, నాయకులు, కార్యకర్తలు

వి.కోట: తన భర్త ఎమ్మెల్యే వెంకటేగౌడను మరోసారి ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ ఆయన భార్య పావనీ గౌడ సోమవారం వి.కోట మేజర్ పంచాయతీ దాసార్లపల్లెలో మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన భర్తతోపాటు చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల్లో గత ప్రభుత్వ పాలనతో పోల్చితే ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఎంత అభివృద్ధి చేశారో ప్రజలు గుర్తెరగాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా వెంకటేగౌడ అభివృద్ధి చేశాడని భావిస్తే ప్రజలు నిండుమనస్సుతో ఓట్లు వేసి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. అభివృద్ధి చేశారు కాబట్టే..ప్రజల్లోకి ధైర్యంగా వచ్చి ఓట్లు అడుగుతున్నట్టు ఆమె చెప్పారు. టీడీపీ నాయకుల ఆచరణ సాధ్యం కాని హామీలను నమ్మి మరోసారి మోసపోరాదన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, సర్పంచ్ పీఎస్ లక్ష్మి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ఆంజనేయులు, కుమార్‌రాజా, హరికుమార్, పూలనాగ, సుబ్రమణ్యం, రమేష్, సుధాకర్‌రెడ్డి, పంచాయతీ నాయకులు, సరస్వతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసింహుని సేవలో భరత్ దంపతులు



స్వామి వారి పూజల్లో భరత్ దంపతులు, నాయకులు

శాంతిపురం: కొలమడుగు పంచాయతీలోని రెడ్లపల్లె వద్ద శ్రీనరసింహస్వామి ఆలయ కుంభాభిషేకం సందర్భంగా సోమవారం ఎమ్మెల్సీ భరత్ తన సతీమణి దుర్గతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. జెడ్పీ మాజీ చైర్మన్ సుబ్రమణ్యంరెడ్డితో పాటు పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేద పండితులు భరత్ దంపతులకు ఆశీర్వచనం పలికారు. పీఏసీఎస్ చైర్మన్ మునిరత్నంగౌడు, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, ఏఎంసీ డైరెక్టర్ శ్రీరాములు, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లలతో భిక్షాటన

- తనిఖీలలో గుర్తించిన అధికారులు
- కదిరి నుంచి వచ్చి యాచిస్తున్నట్టు తేలిన వైనం



భిక్షాటన చేస్తున్న వారిని గుర్తిస్తున్న అధికారులు

పలమనేరు: పట్టణంలో కొన్నాళ్లుగా చిన్నపిల్లలతో కొందరు మహిళలు భిక్షాటన చేయిస్తున్నారనే విషయమై ఎస్ఎస్ఏ, ఐసీడీఎస్, విద్యాశాఖ అధికారులు సంబంధిత సచివాలయ సిబ్బందితో కలసి సోమవారం పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేశారు. మూడు బృందాలుగా ఏర్పడిన అధికారులు పద్మశ్రీ సర్కిల్, గుడియాత్తం రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ ప్రాంతం, రంగాపురం సర్కిళ్లలో చిన్న పిల్లలను చంకన పెట్టుకుని యాచిస్తున్న పదిమంది పిల్లలు, వారి తల్లులను గుర్తించారు. వీరందరినీ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్దకు తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. వీరంతా కదిరి ప్రాంతం నుంచి పలమనేరుకు వచ్చినట్టు తెలిసింది. పిల్లలతో ఇలాంటి పనులు చేయించడం నేరమని ఎస్ఎస్ఏ సెక్టోరియల్ ఆఫీసర్ అజయ్‌కుమార్ హెచ్చరించారు. తాము సొంతూరికి వెళ్లి అక్కడ బడి ఈడు పిల్లలను బడికి పంపుతామని తల్లులు తెలిపారు. దీంతో వీరిని వారి సొంత గ్రామాలకు తరలించనున్నట్టు అధికారులు తెలిపారు. సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని, ఎంఈఓలు బాలసుందరం, సీఆర్‌పీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

కుప్పం: అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక అధికారులు కుప్పం రైల్వే స్టేషన్‌లో కరపత్ర ప్రచారం చేశారు. అగ్నిమాపక వారోత్సవాల పురస్కరించుకుని సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాల తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అలాగే గ్యాస్, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల సంభవించే ప్రమాదాలు, వాటి నుంచి అప్రమత్తంగా ఎలా బైటపడాలో అవగాహన కల్పించారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



పుంగనూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, చైర్మన్ అలీమ్‌బాషా

పుంగనూరు: వైఎస్సార్ సీపీకి ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరుతూ సోమవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషాతో కలసి రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. అలాగే రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం తూర్పుమొగశాలలో, ఎన్ఎస్.పేటలో సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దీన్ షరీఫ్, సచివాలయాల కన్వీనర్ వరదారెడ్డి, మైనారిటీ నాయకుడు ఎంఎం.సాధిక్, కౌన్సిలర్ జయభారతితో కలసి ప్రచారం చేశారు. నానబాలవీధిలో కౌన్సిలర్ నయీంతాజ్, మైనారిటీల నాయకుడు ఇంతియాజ్‌ఖాన్, ఉబేదుల్లా కాంపౌండులో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మండలంలోని సింగిరిగుంటలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి , బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఓబిరెడ్డిపల్లెలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దేశిదొడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిలకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బోయకొండ డైరెక్టర్ రాజేష్, నాయకులు సురేష్, రమణ, ప్రభు, శంకరప్ప, ఎస్టీటి సోము, షామీర్ పాల్గొన్నారు.

గడ్డంవారిపల్లెలో..

చౌడేపల్లె: సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డిలకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు కోరారు. సోమవారం గడ్డంవారిపల్లె పంచాయతీ బత్తలాపురంలో జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, జెసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, సర్పంచ్ భాగ్యవతితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. మంత్రి, ఎంపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్ర ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు.

వైఎస్సార్ సీపీలో టీడీపీ నేతల చేరిక

బత్తలాపురంలో టీడీపీకి చెందిన మంజులమ్మ, మల్లికార్జున, టి.నంద వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి జెడ్పీటీసీ, పార్టీ కన్వీనర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు శరత్‌కుమార్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గురుమూర్తి, ఓబుల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు రెడ్డెప్పరెడ్డి, సుబ్బారెడ్డి, నేతలు సుబ్బయ్య, గిరిబాబు, ఎస్.రెడ్డెప్పరెడ్డి, సుజాత, కృష్ణయ్య, ముకుంద, రెడ్డెప్ప, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భారీ మెజారిటీ సాధిద్దాం

సదుం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి భారీ మెజార్టీ వచ్చేలా అందరూ కృషి చేయాలని మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి కోరారు. మండలంలోని గొంగివారిపల్లె, రెడ్డివారిపల్లె, జోగివారిపల్లె, బూరగమంద పంచాయతీలలో వారు ఎన్నికల ప్రచారం చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిని మళ్లీ గెలిపిస్తే మరింతగా అభివృద్ధి చేస్తారని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ ఎల్లప్ప, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సర్పంచులు నర్మద, వెంకటరమణ, అనితాకుమారి, హనుమంతరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున, నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాసులు, హరిప్రసాద్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, గణేష్ రెడ్డి, సాకేతరెడ్డి, ఆనందరెడ్డి, శివ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

పులిచెర్ల(కల్లూరు): వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం మంగళంపేటలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పుంగనూరు శాసనసభ్యులుగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే మరోసారి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, సర్పంచ్ మధు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, రాయల్ మోహన్, శ్రీనివాసులు రెడ్డి, జాఫర్ హుస్సేన్, లక్ష్మీపతి, మునిరాజ, ఇలియాజ్, సురేంద్ర, దేవాచారి తదితరులు పాల్గొన్నారు.

మేం జగనన్న స్టార్ క్యాంపెయినర్లం

పలమనేరు: జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామంటూ జనమే ఏకమై స్థానిక నాయకులతో కలసి మండలంలోని మొరం పంచాయతీ కేంద్రంతోపాటు నడిమిదొడ్డిపల్లె, రాజీవ్‌నగర్ కాలనీలలో సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. సాధరణంగా పార్టీ అభ్యర్థితోపాటు నాయకులు ప్రచారానికి వెళ్లడం చూస్తుంటాం. కానీ ఇక్కడ పంచాయతీలో ప్రజలే నాయకులతో కలిసి గ్రామాల్లో ఇంటింటా వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటూ ప్రచారం చేశారు. అలాగే సాకేవూరులోనూ ప్రజలు అక్కడున్న ద్వితీయశ్రేణి నేతలతో కలసి ప్రచారం చేశారు.



నడిమిదొడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న జగనన్న స్టార్ క్యాంపెయినర్లు



ఎన్ఎస్.పేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



పుంగనూరు : నానబాలవీధిలో..



పుంగనూరు : సింగిరిగుంటలో..



ఓబిరెడ్డిపల్లెలో ప్రచారం నేతలు



పులిచెర్ల : మంగళంపేటలో..





పుంగనూరు : యూబీ కాంపౌండులో.., ప్రచారం చేస్తున్న కొండవీటి నాగభూషణం



చౌడేపల్లె : పార్టీలో చేరిన టీడీపీ నేతలు





సదుం : గొంగివారిపల్లెలో ఇందిరమ్మ ప్రచారం, రెడ్డివారిపల్లెలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు